ఆనంద కేళీ.. హోలీ



సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ నియోజక వర్గాల్లో హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. ఆదివారం రాత్రి కామదహనంతో ప్రారంభమైన హోలీ వేడుకలు సోమవారం ఉదయం నుంచి కాలనీలు, బస్తీల్లో పిల్లలు, పెద్దలు, యువత పెద్ద ఎత్తున బయటకు వచ్చి రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో డీజేలు పెట్టి నృత్యాలు చేస్తూ సందడి చేశారు.

–సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ జోన్ల బృందం



హోలీ సంబరాల్లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్



చిన్నారులతో కలిసి హోలీ సంబరాల్లో పాల్గొన్న సీఐ పల్లె పద్మ



పద్మారావునగర్‌లో హోలీ సంబరాలు



స్వామి నారాయణ్ మందిర్‌లో పూజలో పాల్గొన్న ఈటల



హోలీ వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ మేయర్



రంగులతో ఓయూ విద్యార్థులు



ఎమ్మెల్యే తలసానికి హోలీ తిలకం దిద్దుతున్న చిన్నారి



హోలీ ఉత్సవాల్లో పాల్గొన్న పద్మశాలి సంఘం నాయకులు





హోలీ వేడుకలో ఓ కుటుంబం



హోలీ వేడుకల్లో దప్పు కొడుతున్న బండా చంద్రారెడ్డి

కుమ్మర్లకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి



చిన్నారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న దునుకు వేలాద్రి

లాలాపేట: తెలంగాణలోని కుమ్మర్లకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని కుమ్మరి శాలివాహన ఐక్యవేదిక అధ్యక్షులు, ఆల్ ఇండియా శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి దునుకు వేలాద్రి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తెలంగాణ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి నేటి వరకు కుమ్మర్లు రాజకీయంగా పూర్తిగా అణిచివేతకు గురయ్యారన్నారు. చివరికి కార్పొరేషన్ నామినేటెడ్ పోస్టుల్లో సైతం కుమ్మర్లకు అవకాశాలు రాలేదన్నారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో దాదాపు 80 వేల మంది, అసెంబ్లీకి దాదాపు 10 వేల మంది కుమ్మర్లు ఉన్నారని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో 10 స్థానాలు, తెలంగాణలో ఒక్క ఎంపీ స్థానాన్ని కేటాయించాలన్నారు. వినతి ఇచ్చిన వారిలో అంజనేయులు, వసంతరాయలు, వీరన్న ఉన్నారు.

సబ్ కమిటీ నివేదిక త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలి

లాలాపేట: జీఓ 317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటైన సబ్ కమిటీ నివేదికను తొందరగా ఇచ్చి న్యాయం చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం సంఘం నాయకులు విజయ్‌కుమార్, దత్తాత్రి, నాగేశ్వర్‌రావు ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. సబ్ కమిటీ నివేదిక త్వరగా వచ్చేలా మంత్రి దామోదర్ రాజనర్సింహా చొరవ తీసుకోవాలని కోరారు.



మార్చిలోనే మాడిపోతున్నాయ్



మార్చి నెలలోనే ఓయూలో పచ్చదనం మాడిపోతుంది. నిరులేక, సిబ్బంది కొరత కారణంగా క్యాంపస్‌లోని ల్యాండ్‌స్కేప్ గార్డెన్‌లోని పచ్చిక మైదానం, చెట్లు ఎండిపోతున్నాయి. ఏప్రిల్, మే నెలలు రాక ముందే పచ్చదనం కనుమరుగవుతోంది. అధికారులు స్పందించి గార్డెన్‌లోని చెట్లు, మొక్కలు, పచ్చిక మైదానాలకు నీరు పెట్టి పచ్చదనం వెల్లివిరిసేలా చర్యలు చేపట్టాలని విద్యార్థులు కోరుతున్నారు. -ఉస్మానియా యూనివర్సిటీ

కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌కు గుణపాఠం చెప్పాలి



సమావేశంలో మాట్లాడుతున్న గోవింద్ నరేష్ మాదిగ

బౌద్ధనగర్: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత మీద అనేక సార్లు హామీలు ఇచ్చి అమలు చేయకుండా మాదిగలను నమ్మించి ద్రోహం చేసిన బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. ఆదివారం బౌద్ధనగర్ డివిజన్‌లోని అశోక్‌నగర్ కమ్యూనిటీ హాల్లో డప్పు మల్లికార్జున్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా అత్యవసర కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2004 నుంచి 2014 వరకు పదేళ్లలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, వర్గీకరణ గురించి పట్టించుకోలేదని, గత పదేళ్లలో ప్రతిపక్షంలో ఉండి కూడా దీనిపై ఒక్క లేఖ కూడా రాయలేదని విమర్శించారు. వర్గీకరణపై చిత్తశుద్ధిలేని కాంగ్రెస్ పార్టీకి మాదిగల ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. కేసీఆర్ కూడా పదేళ్లు అధికారంలో ఉండి వర్గీకరణపై అంశంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ఈ ఉద్యమంలో పాల్గొన్న మాదిగ బిడ్డలను జైలులో పెట్టించాడని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణపై ప్రధాన మంత్రి మోదీ అంకితభావంతో ఉన్నారని, ఈ అంశాన్ని ఆయన దృష్టికి తీసుకుని వెళ్లిన కిషన్‌రెడ్డికి మాదిగలు అండగా ఉండాలని సూచించారు. ఎస్సీ వర్గీకరణ అంశం, ఎమ్మార్పీఎస్ వైఖరి మీద ఈ నెల 26వ తేదీన ముదిరాజ్ భవన్‌లో సికింద్రాబాద్ పార్లమెంటు స్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని దీనికి పెద్ద ఎత్తున మాదిగలు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో భిక్షపతి, కొమ్ము శేఖర్, నరసింహారావు, శివ, సాయికుమార్, శివప్రసాద్, రాములు హాజరయ్యారు.

ముగ్గువేసి..చెత్త వేయకుండా చేసి!



కాలనీ, బస్తీలు, బహిరంగ ప్రదేశాలు, రోడ్లపై చెత్త వేయరాదంటూ జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో గత కొన్ని రోజుల నుంచి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. సోమవారం తార్నాక డివిజన్ శాంతినగర్, లాలాపేట ప్రాంతాల్లోని గార్బేజ్ వర్ణరేబుల్ పాయింట్(జీవీపీ)ల వద్ద స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో చెత్త వేసి ప్రాంతాలని శుభ్రం చేసి ముగ్గులు వేశారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయవద్దని స్థానికులకు అవగాహన కల్పించారు. రానున్న రోజుల్లో చెత్త వేసే ప్రాంతాలు లేకుండా చేయాలనే లక్ష్యంగా జీహెచ్‌ఎంసీ ముందుకెళ్తుందని ప్రజలందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ శ్రీనాథ్, సీఓ శ్రీవాణి, ఆర్పీలు మమత, అనసూయ, ఎస్‌హెచ్‌జి సభ్యులు సంతోషమ్మ, పద్మ, కవిత పాల్గొన్నారు. -లాలాపేట

నేడు ఎమ్మార్పీఎస్ సమావేశం

పద్మారావునగర్: సికింద్రాబాద్ బోయిగూడ ముదిరాజ్ భవన్‌లో ఈ నెల 26(నేడు) సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం జరగనుంది. సాయంత్రం 5 గంటలకు జరిగే సమావేశంలో ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ హాజరవుతున్నట్లు టీవీ నర్సింహా, డప్పు మల్లికార్జున్ ఓ ప్రకటనలో తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మార్పీఎస్ అనుసరించాల్సిన వ్యూహంపై మంద కృష్ణమాదిగ దిశానిర్దేశం చేస్తారన్నారు.

ఎర్రగడ్డ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

సనత్‌నగర్: టమాటా రూ.11, నల్లవంకాయ 18, పొడుగు వంకాయ 18, బెండకాయ 45, పచ్చిమిర్చి 45, బజ్జీమిర్చి 35, క్యాప్సికమ్ 70, పచ్చకాకర 45, పందిరి బీర 35, క్యాబేజీ 19, క్యారెట్ 19, దొండ 28, గుండుబీన్స్ 50, గింజ చిక్కుడు 50, గోకరకాయ 35, కీర 23, దోసకాయ 18, బీట్‌రూట్ 19, ఉల్లిగడ్డ 19, ఆలుగడ్డ 25, చామగడ్డ 35, మొరంగడ్డ 15, కందగడ్డ 60, సొరకాయ 9, పొట్లకాయ 13, అరటికాయ 9, మునగకాయ 3–4, ముల్లంగి 4–5. ఈ ధరలు మంగళవారం ఉదయం 9 గంటల వరకు అమలులో ఉంటాయి.

నల్లపోచమ్మకు ఎమ్మెల్యే తలసాని పూజలు



అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే తలసాని

సనత్‌నగర్: బేగంపేట బ్రాహ్మణవాడీలోని నల్లపోచమ్మ అమ్మవారిని సోమవారం మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయ పునఃనిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠ జరిగి 40 రోజులు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన మండల పూజల్లో ఆయన పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయనను ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు శ్రీహరి, ఆరీఫ్, ఆలయ నిర్వాహకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదానం



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న శ్రీగణేష్

రసూల్‌పురా: ఫాల్గుణ పౌర్ణమి, హోలీ పండగ సందర్భంగా కంటోన్మెంట్‌లోని బాలంరాయి దండుమారమ్మ ఆలయంలో సోమవారం చండీయాగం, సత్యనారాయణ వ్రతం ప్రత్యేక పూజలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీగణేష్, ఆర్టీసీ మాజీ చైర్మన్ కొత్త సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బల్వంత్‌రెడ్డి, రవి, మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజశేఖర్‌కు డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న రాజశేఖర్

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ భౌతికశాస్త్రం విభాగంలో రాజశేఖర్ పీహెచ్‌డీ డాక్టరేట్ డిగ్రీ పట్టా అందుకున్నారు. ఓయూ పరిధిలోని సైఫాబాద్ పీజీ కాలేజీ ప్రిన్సిపల్ ప్రొ.లక్ష్మణ్ నాయక్ పర్యవేక్షణలో ఇన్వెస్టిగేషన్ ఆఫ్ స్ట్రక్చరల్, మ్యాగ్నెటిక్ అండ్ ఎలక్ట్రికల్ ప్రాపర్టీస్ ఆఫ్ రేర్ ఎర్త్ డోప్డ్ 'Ni-Cu' ఫెర్రైట్స్ అనే అంశంపై పరిశోధనకు డాక్టరేట్ లభించింది. హుజూరాబాద్‌లోని కిట్స్ కాలేజీలో అధ్యాపకులుగా పని చేస్తున్న రాజశేఖర్‌ను పలువురు అభినందనలు తెలిపారు.

వ్యక్తి మృతదేహం స్వాధీనం



రాంగోపాల్‌పేట్: గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహన్ని గోపాలపురం పోలీసులు స్వాధీనం చేసికున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. సెయింట్ మేరీస్ రోడ్‌లోని మెట్రో పోలీస్ హోటల్ భవనం ముందు గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడికి వయస్సు 40–45 ఉంటుందని ఒంటిపై తెలుపు రంగుపై నలుపు రంగు చుక్కల చొక్కా, బూడిద రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని మృతుడి దగ్గర ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో మృతదేహన్ని గాంధీ మార్చురీకి తరలించామన్నారు.

బ్రాహ్మణ సమాజాన్ని ప్రభుత్వం బలోపేతం చేయాలి

లిబర్టీ: ఆర్థికంగా, రాజకీయంగా వెనుబడి అత్యంత దయనీయ జీవితాలు వెళ్లదిస్తున్న బ్రాహ్మణ సమాజాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అఖిల భారత బ్రాహ్మణ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు ఉమా శంకర్, భారతీయ ధార్మిక సేవా సమితి జాతీయ అధ్యక్షులు కె.వి.ఎస్.శర్మ కోరారు. పేరుకు మాత్రమే ఉన్నత వర్గాలైన బ్రాహ్మణులు ఆర్థికంగా చితికిపోయే దయనీ జీవితాలు వెళ్లదీస్తున్నారన్నారు. జీవన స్థితిగతుల్లో ప్రమాణాల్లో ఏమాత్రం మార్పు లేదన్నారు. భారతీయ ధార్మిక సేవా సమితి కార్యాలయంలో వారు మాట్లాడుతూ... పౌరోహిత్యం, అర్చకత్వం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని ఏ ప్రభుత్వం వచ్చినాక తమకు పాలకుల నుంచి సరైన సహాయం అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాహ్మణులకు ఆర్థికంగా ప్రభుత్వం చేయూతని ఇవ్వాలని సంక్షేమ పథకాల మనలో ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అర్చకులకు వేతనాలు పెంచాలని సూచించారు. పేదరికంలో ఉన్న అన్ని వర్గాలలో సమానంగా ఆర్థిక పురుగతి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

'బీసీల సమస్యల పరిష్కారంలో బీజేపీ విఫలం'

లిబర్టీ: సామాజిక, ఆర్థిక సమానత్వానికి దూరంగా ఉంటూ దయనీయ జీవితాలు వెళ్లదీస్తున్న బీసీలు సంఘటిత శక్తిని చాటాలని బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుంద్రు కుమారస్వామి కోరారు. విడిపోతే పడిపోతం ఐక్యంగా ఉంటే రాజ్యాధికారం సాధిస్తామనే సూత్రాన్ని బీసీలు విస్మరించకూడదని ఆయన హితవు పలికారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీసీలు రాజ్యాధికారానికి చేరువలో ఉన్నారని వచ్చే ఎన్నికల్లో బీసీల రాజ్యాం తథ్యమని స్పష్టం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దాదాపు పదేళ్ల కాలంలో బీసీలకు చేసింది ఏమీ లేదని ఒక్క సమస్యా పరిష్కరించలేదని విమర్శించారు. బీసీ కులగణన చేయాలంటే చేయలేదని బీసీ మంతిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బీసీల అభివృద్ధి కోసం బడ్జెట్ కేటాయించలేదని అన్నారు. బీసీలు కీలక ఘట్టంలో ఉన్నారని ఇప్పుడు తీసుకునే నిర్ణయం పైనే బీసీల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ఒక్క అడుగు వెనక్కి వేసిన మళ్లీ ఐదేళ్లు అణిచివేతకు గురికావాల్సిందేనని కుమారస్వామి అన్నారు. ఆలోచించి బీసీలకు అధికారం రావాలంటే రానున్న రెండు నెలల సమయం కీలకమని మిషన్ 2024 లక్ష్యంగా బీసీల పోరాటం ఉంటుందని తాము వెనుకడివేసే ప్రసక్తే లేదని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తాడోపేడో తెల్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు.